విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 02, అక్టోబర్ 2024

పేదల సంక్షేమ పథకాల అమలు తెలుసుకునేందుకే పల్లెనిద్ర : సీపీఐ

- గ్రామాల్లో సమస్యలు తెలుసుకొనేందుకుకే
- పార్టీ బలోపేతం కోసం
- రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు
- తదితర సమస్యల పరిష్కారం కోసమే పల్లెనిద్ర : సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర–కూడేరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అర్హులైన పేదలకు అందుతున్నాయా, లేదా అని తెలుసుకునేందుకు పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ తెలిపారు.ఆదివారం రాత్రి పి.నారాయణపురం శాఖ కార్యదర్శి చిన్న ఓబులేసు అధ్యక్షతన శాఖ సమావేశం అనంతరం పల్లె నిద్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పాల్గొన్న జాఫర్ మాట్లడుతూ గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనను న్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పి.నారాయణపురం నుంచి కరుట్ల పల్లి హైస్కూల్‌కు వెళ్లాలంటే వందలు రూపాయలు వెచ్చించి ఆటోల్లో ప్రయాణం చేయాల్సి వస్తోందన్నారు. కూలి, పనులు చేసుకొంటూ జీవనం సాగిస్తున్నామని విద్యార్థుల తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం ఆర్‌టీసీ అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు. గ్రామంలో రైతులు కంది, ఆముదం పంటలు ఎకరానికి పది పదఅయిదు వేల రూపాయలు ఖర్చు చేసినా కనీసం పంట పెట్టు బడులు వెళ్లడం లేదని తెలిపారు. రైతులకు అందాల్సిన ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ వంటివి ఇంత వరకు అందడం లేదని వారి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో సైడు కాలువలు లేక. మురికి నీరు నిల్వ ఉండి దోమలు అభివృద్ధి చెంది ప్రజలు రోగాలు బారిన పడుతున్నారన్నారు. గ్రామంలో ఉమ్మడి కుటుంబంలో ఉంటూ ఇళ్ల స్థలాలు, ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామ న్నారు. అనంతరం జాఫర్ మాట్లాడుతూ వీలైనంత తొందరలో అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిస్కారం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాలూకా కార్యదర్శి జె.మల్లి కార్జున, రైతు సంఘం తాలూకా ఆర్గనైజింగ్ కార్యదర్శి మంచి నీళ్ళ వరప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు ఎం.రాయుడు, నాయకులు మంచి నీళ్ల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె నిద్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి

విశాలాంధ్ర–రాప్తాడు: ఏళ్ల తరబడి ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే పల్లె నిద్ర జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో రైతు సంఘం సహాయ కార్యదర్శి శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా చిరుతల మల్లి కార్జున హాజరయ్యారు. ఆయన మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు గడుస్తున్నా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తూ చేతులు ఎత్తేశారని ఆరోపించారు. ప్రజలు సూపర్ సిక్స్ అడుగుతారని తిరుమల లడ్డు వ్యవహారంపై రాజకీ యం చేస్తున్నారని, ఇది ఎంత మాత్రం సరికాదన్నారు. సూపర్ సిక్స్‌లో బాగంగా ఇచ్చిన హామీలను అమలు చేయా లని సీపీఐ ఆధ్వర్యంలో పల్లె నిద్ర కార్యక్రమానికి శ్రీకారం చూట్టామన్నారు. ఈ పల్లె నిద్ర రాష్ట్ర వ్యాప్తంగా పల్లెపల్లెలో తిరుగుతూ పథకాలు అమలకు ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. అనంతపురం రూ రల్, ఆత్మకూరు మండల కార్యదర్శులు రమేష్, నీళ్లపాల రామకృష్ణ, సహాయ కార్యదర్శి నరేష్, రాప్తాడు గిరిజన సమైక్య రాష్ట్ర నాయకులు వైల్ రామాంజనేయులు, ఏఐ వైఎఫ్ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి ధనుంజయ పాల్గొన్నారు.

సచివాలయం సిబ్బంది సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర–కూడేరు: తెల్లవారక ముందే వృద్ధులు, దివ్యాంగుల, ఒంటరి మహిళా తదితరులు పింఛన్‌లు ఇంటి దగ్గరకే వచ్చి పింఛన్ పంపిణీ చేయడం అభినందనీయమని సీపీఐ జిల్లా కార్య దర్శి సి.జాఫర్ అన్నారు. సోమవారం పి.నారాయణ పురంలో మహిళా సచివాలయ ఉద్యోగి పంపిణీ సేస్తున్న పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని వృద్ధులుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాలూకా కార్యదర్శి మల్లికార్జున, నాయకులు ఎం.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సెక్యూరిటి సిబ్బందికి డ్రస్‌లు పంపిణీ

విశాలాంధ్ర – జేఎన్టీయూఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయంలో పనిచేస్తున్న సెక్యూరిటి సిబ్బందికి డ్రస్‌లు, బెల్టులు, బూట్లు, షూస్ తదితర వాటిని ఉప కులపతి ఆచార్య హెచ్.సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య, ఐసిఎస్ డైరెక్టర్ ఆచార్య పి.ఆర్.భానుమూర్తి మంగళవారం పరిపాలన భవనంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో సమర్థవంతంగా నిర్వహించి విశ్వ విద్యాలయం కీర్తి ప్రగతికి కృషి చేయాలని సూచించారు.

సబ్సిడీతో పప్పు సెనగ పంపిణీ చేయాలి

విశాలాంధ్ర–బెలుగుప్ప: గత ఏడాది రబీలో అతివృష్టి, అనావృష్టి కారణంగా సాగు చేసిన పంటలు పూర్తిగా నష్టపోవడంతో రైతులకు 90 శాతం సబ్సిడీతో పప్పుసెనగ విత్తనాలు అందించాలని ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బీహెచ్ రాయుడు డిమాండ్ చేశారు. బెలుగుప్ప మండలంలో నల్లరేగడి రైతులకు పెట్టిన పెట్టుబడి రాక పోవడంతో అప్పులో కూరుకుపోయారని, ప్రభుత్వం రబీలో నష్టపోయిన రైతులు ఆదుకోవాలని కోరారు. 2024 రబీలో పప్పు శనగ 25 శాతం సబ్సిడీ ఇస్తామని ప్రకటించడం వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. రైతులు పంటలుసాగు చేయాలంటే ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం సబ్సిడీ సవరించి 90 శాతం సబ్సిడీతో ఇవ్వాలని కోరారు.

జిల్లాస్థాయి పోటీలకు బాల మేధావి విద్యార్థులు

విశాలాంధ్ర–డి.హీరేహాళ్: మండలం కల్యం గ్రామంలోని ప్రభుత్వం నిర్వహించే ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు యందు బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఇందులో కబడ్డీ పోటీలకు హెచ్.ఈశ్వర్, బి.బాలునాయక్ ఎంపిక కాగా వాలీబాల్ పోటీలకు ఎస్.అనూష ఎంపిక కావడం జరిగింది. జిల్లాస్థాయి పోటీలకు బాల మేధావి విద్యార్థులు ఎంపిక కావడం పట్ల బాల మేధావి యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందనలు తెలిపారు.

అగాపేలో ఘనంగా ప్రపంచ వృద్ధుల దినం

విశాలాంధ్ర–యాడికి: మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆశ్రమ నిర్వాహకులు బత్తుల ప్రసాద్ ఆశ్రమంలోని వృద్ధులచేత కేక్ కట్ చేయించి వారికి మిఠాయిలు తినిపించారు. వారికి మంచి ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని, ఈలాంటి అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాలు ఆశ్రమంలో ఎన్నో జరుపుకోవాలన్నారు.

పాత బకాయిలతో జమచేయద్దు : సీపీఐ

విశాలాంధ్ర–శింగనమల: సరైన వర్షాలు కురవక,పెట్టిన పెట్టుబడులు రాక అప్పుల పాలై రైతుల పరిస్థితి దారుణంగా తయారై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్పయాదవ్ అన్నారు. మండల పరిధిలోని సలకం చెరువు స్టేట్ బ్యాంక్ మేనేజర్‌కి ఏపి రైతుసంఘం అద్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఒకవక్క ప్రైవేటు వ్యక్తుల దగ్గర అధిక వడ్డీలకు తెచ్చుకొని మరోపక్క బ్యాంకులలో ఋణాలు తీసుకొని సకాలంలో చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బ్యాంకులు సబ్సిడీ క్రింద పాడిపశువులకు గొర్రెలకు, మేకలకు, చేనేత కార్మికులకు, చేతి వృత్తులకు సబ్సీడీఋణాలు ఇవ్వకపోవడం వల్ల ప్రైవేటు వ్యక్తుల దగ్గర నుండి అప్పులు తీసుకొని అప్పులు పాలవుతున్నారన్నారు. ఇప్పటికైనా స్పందించి అన్ని వర్గాల వారికి సబ్సిడీలతో ఋణాలు అందించాలని డిమాండ్ చేశారు. హెరాల్డ్‌లో పెట్టిన ఖాతాలను రెగ్యులైజ్ చేయాలనిడిమాండ్ చేశారు. చేనేత కార్మిక సంఘం నేసే మధు, సీపీఐ సీనియర్ నాయకులు పి.నారప్ప, సాలన్న, రాధాకృష్ణ, శంకర, రైతులు నాగలింగం, భూపాల్, శ్రీనివాసులు, రామాంజ నేయులు పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ ఆవిర్భావ దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర–అనంతపురం: పట్టణంలో మంగళవారం అనంతపురం బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ ఎస్.ముజీబ్ పాషా, ఐటిఎస్, ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బీఎస్ఎన్ఎల్ సిబ్బంది, ఛానెల్ భాగస్వాములు, టెలికాం ఇన్ఫ్రా ప్రొవైడర్లు అందరూ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు. ఆయన మాట్లాడుతూ బీఎస్ఎన్ఎల్ తన సేవలను ప్రారంభించి నేటితో 25వ సంవత్సరం లోకి అడుగుపెట్టింది అన్నారు. ఈ ర్యాలీ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ అందిస్తున్న వివిధ సేవలపై ప్లకార్డులు మరియు ఫ్లెక్సు ప్రదర్శించడం జరిగిందన్నారు. జిల్లాలో బిఎస్ఎన్ఎల్ 4జి సేవలను ప్రారంభిస్తున్నందున, సరసమైన ధరలలో బిఎస్ఎన్ఎల్ యొక్క 4జి సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ ర్యాలీలో అధికారులు, వివిధ అసోసియేషన్స్, యూనియన్ ప్రతినిధులు, మొబైల్ ఫ్రాంఛైజీలు, ఎల్టీటీహెచ్ టిప్స్ పాల్గొన్నారు.

సబ్సిడీతో పప్పు సెనగ పంపిణీ చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర–శింగనమల: 60 శాతం సబ్సిడీతో పప్పు సెనగ పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటీ రామాంజనేయులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో రబీ సీజన్లో 60 శాతం సబ్సిడీ తో పప్పు శనగ విత్తనాలు ఇవ్వాలని మంగళవారం పుట్లూరు మండల కేంద్రములోని తహాసిల్దార్ కార్యాలయం సమీపంలో విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటీ రామాంజనేయులు, మండల కార్యదర్శి సత్తార్ గోపాల్‌లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వస్తే సామాన్య ప్రజల తో పాటు రైతులకు ఎన్నో విధాలుగా వూరట కలుగుతుందని ఆశపడి అధికారాన్ని కట్టబెట్టారన్నారు. రైతాంగాన్ని అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. పప్పు శనగ విత్తనాలు 60 శాతం సబ్సిడీతో మంచి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు టి.బాల గుర్రయ్య, ఉపాధ్యక్షులు చిన్ని కృష్ణుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న కుల్లాయప్ప, మండల నాయకులు గోపాలకృష్ణ, రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి టి.ఓబులయ్య, కమిటీ సభ్యులు అంకిరెడ్డి ఓబుల్ రెడ్డి, నాగమణింద్ర, రైతులు అంజనప్ప, పెద్ద నరసింహులు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి పోటీలు

విశాలాంధ్ర–కణేకల్లు టౌన్: స్థానిక జడ్పిహెచ్ఎస్ బాయ్స్ స్కూల్ నందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టెస్ట్‌ను మంగళవారం నిర్వహించారు. గవర్నమెంట్ మేనేజ్మెంట్ జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలకు సంబంధించి కే. అర్చన, ఎస్.బుష్రా, ఎస్.సుష్మ విద్యార్థినులు, ప్రైవేట్ మేనేజ్మెంట్ తరఫున అయోధ్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు సంబంధించిన బి.రోహిత్, ఎం.గణేష్, కె.ఉదయ్, సింహ విద్యార్థులు మండల విజేతలుగా నిలిచి డిస్టిక్ లెవెల్‌కు సెలెక్ట్ అయ్యారు.

అక్రమ ఇసుక తరలింపును అడ్డుకోలేరా?

నాయకులే ఇసుకాసురులా

విశాలాంధ్ర–శింగనమల: మండలంలో అక్రమ ఇసుక రవాణా యదేచ్ఛగా కొనసాగుతోందని, ఉచిత ఇసుక రవాణా చేపడతామని చెబుతున్నా నాయకులు మాత్రం వినడం లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాటలను నాయకులు బేఖాతరు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. శింగన మల మండలం జలాలపురం, గ్రామంలో రాత్రి వేళల్లో నిద్ర లేకుండా ట్రాక్టర్లో టిప్పర్లతో హడావుడి చేస్తూ ఇసుకను అక్రమార్కులు తరలిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం రాత్రి ఒక నాయ కునికి సంబంధించిన ట్రాక్టర్ ద్వారా యథేచ్ఛగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ హడావిడిలో ఆంజనేయ స్వామి గుడి కాంపౌండ్‌ను ఇసుక ట్రాక్టర్ తో గుద్ది కాంపౌండ్ గోడ పడగొట్టారని, తమకు గ్రామం లో ట్రాక్టర్లు టిప్పర్లతో నిద్ర లేకుండా గ్రామం లో అలజడి సృష్టిస్తున్నారని, తాము ట్రాక్టర్లకు అడ్డుపోతే ట్రాక్టర్లతో గుద్ది చంపే పరిస్థితిల్లో అక్రమ ఇసుక రవాణా దారులు న్నారని జలాలపురం గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆంజనేయ స్వామి గుడి కాంపౌండ్ గోడను పడగొట్టిన ట్రాక్టరును గ్రామస్తులు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కొంతమంది పలుకుబడి కలిగిన నాయకులు, రాత్రి వేళల్లో యథేచ్ఛగా అక్రమ ఇసుకను తరలిస్తున్నారు. పోలీసులు ఎన్నిసార్లు సీజ్ చేసినా వినకుండా నాయకుల అక్రమ సంపాదన కొనసాగిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ట్రాక్టర్ దగ్గర గలాటా జరుగుతున్న విషయాన్ని సీఐ కౌలుట్లయ్య తెలుసుకొని గ్రామస్తులను శాంతింపచేసి ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించారు.

బాలుడి వైద్యం కోసం రూ.30 వేల ఆర్థిక సాయం

విశాలాంధ్ర–శెట్టూరు: కళ్యాణదుర్గం నియోజక వర్గంలో కుందుర్పి మండలంలో ఓ బాలుడికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ బాసటగా నిలిచారు. కుందుర్పి మండలం యర్రగుంట గ్రామం చెందిన చెలిమప్ప, అశ్విని దంపతులకు ఏడాదిక్రితం మగబిడ్డ జన్మించారు. బాలుడు అనారోగ్యంతో ఏడుస్తుంటే తల్లితండ్రులు వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్ళారు. అక్కడి డాక్టర్లు బాలుడికి వైద్య పరీక్షలు నిర్వహిస్తే కిడ్నీలు ఇన్ఫెక్షన్‌కు గురయ్యాయి. వెంటనే ఆపరేషన్ చేయిస్తేనే బిడ్డ బ్రతుకుతారని డాక్టర్ తెలపడంతో కుటుంబ సభ్యులు అనంతపురంలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్ళగా ఆపరేషన్‌కు రూ.30 వేలు అవుతుందని తెలిపారు. దీంతో చెలిమప్ప తన స్వగ్రామంలోని ఇల్లు 50వేలకు అమ్మకానికి పెట్టి బాలుడిని ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. కాని ఇల్లు అమ్మడుపోలేదు. ఆసుపత్రి వారు డబ్బులు కడితేనే ఆపరేషన్ మొదలు పెడతామని చెప్పగా చెలిమప్ప తన మిత్రుల సలహాతో చివరి ప్రయత్నంగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ వారికి తన దీన స్థితిని తెలిపారు. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ బద్దేనాయక్ తక్షణమే ట్రస్ట్ సభ్యులు మహలింగ మిత్రుడు శివలను నేరుగా ఆసుపత్రికి పంపించి హాస్పిటల్ ఖర్చు రూ.30 చెల్లించి, ఏడాది వయసున్న బాలుడికి ఆపరేషన్ చేయించారు. ప్రస్తుతం బాలుడి ఆపరేషన్ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ఇన్ఫినిటీ చారిటబుల్ సభ్యుడు మహలింగ, మిత్రులు శివ, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలి : సీపీఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర–కూడేరు: ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలతో అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గెలిశాక వాటి వైపు కన్నెత్తి సూడడం లేదని, వాటిని వెంటనే అమలు పరచాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ అన్నారు. సోమవారం కూడేరులోని ప్రముఖ హెూటల్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక్క పింఛన్ తప్ప మిగతా ఐదు పథకాలు అమలు కాలేదన్నారు. ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి, రైతు భరోసా, రూ.20 వేల లాంటి పథకాలు అమలు కాక పోవడంతో ఆయా వర్గాల వారు తీవ్ర నిరాశతో ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలను సంతృప్తి పరచడం లేదన్నారు. తిరుపతి లడ్డు పైనే దృష్టిపెట్టి సంక్షేమ పథకాలు అమలును దాట వేస్తున్నారన్నారు. పీఏబీఆర్ డ్యామ్‌కు 11 టీఎంసీల నీరు రావాల్సి ఉన్నా 5 టీఎంసీలకు పరిమితం చేసి రైతులకు తీవ్ర అన్యాయం చేసున్నారన్నారు. కల్తీ ఎరువులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీఏబీఆర్ కుడి కాలువ ద్వారా 49 చెరువులుకు నీరిచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. సీపీఐ తాలూకా కార్య దర్శి జె.మల్లి కార్జున, వ్యవసాయ సంఘము జిల్లా కమిటీ సభ్యులు పెరుగు సంగప్ప, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు పార్వతి ప్రసాద్, సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు, రమణప్ప, రైతు సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ మంచి నీళ్ళ వరప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘము తాలూకా కార్యదర్శి మాల రాయుడు, నాయకులు మంచి నీళ్ల రవి కుమార్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మున్సిపల్ కార్మికుడు మృతి

విశాలాంధ్ర–రాయదుర్గం టౌన్: మున్సిపల్ కార్యాలయం నందు అవుట్సోర్సింగ్ కార్మికుడిగా పని చేస్తున్న హెచ్.కొల్లారి (42) అనుమానాస్పదంగా మృతి చెందాడు. వివరాల మేరకు ఆదివారం నుండి అతను కనబడుకపోవడంతో కుటుంబ సభ్యులు వెదక సాగారు. మంగళవారం పట్టణ సమీపంలోని శాంతినగర్ గౌడ లేఔట్ నందు మృతదేహాన్ని గుర్తించారు. గుర్తు పెట్టలేని స్థాయిలో ఉంది. సమీపంలో ఉన్న మృతిని ద్విచక్ర వాహనాన్నిబట్టి గుర్తించారు. మృతునికి గత ఆరు సంవత్సరాల క్రితం భార్య మృతి చెందింది. ఇద్దరు ఆడపిల్లల ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని ఆధారాలు సేకరించారు. మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రవీంద్ర యాదవ్, మున్సిపల్ కార్మికులు సంఘటన స్థలానికి చేరుకుని అధి కారుల ఆదేశాల మేరకు మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి తరలించారు. మున్సిపల్ చైర్ పర్సన్ కోరాళ్ళ శిల్ప ఆస్పత్రి చేరుకొని బంధువులను, కుటుంబ సభ్యులను పరివర్శించారు. సంఘట నపై నిజానిజాలు నిర్ధారించాలని పోలీ సులను కోరారు. మృతి చెందిన వ్యక్తి బీఎస్పీ సానుభూతిపరుడు కావడంతో చిందనూరు నాగరాజు, ఉలిగప్ప పోలీస్ స్టేషన్ చేరుకొని దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. మున్సిపల్ కార్మికులు ఘన నివాళులర్పించారు.

రూ.2.52 లక్షల పింఛన్ సొమ్ముతో ఉద్యోగి పరారు

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం విడపనకల్లు సచివాలయం-2లో పని చేస్తున్న సర్వేయర్ ఇనయతుల్లా పింఛన్‌దారులకు పంపిణీ చేయాల్సిన రూ.2.52 లక్షల రూపాయలతో పరారయ్యారు. విషయం తెలుసుకున్న మండల ప్రజా పరిషత్ అధికారి శ్రీనివాసులు మంగళవారం విడపనకల్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం 52 మంది పింఛన్‌దారులకు డబ్బులు పంపిణీ చేయడానికి 30వ తేదీ సోమవారం సాయంత్రమే సర్వేర్ ఇనయతుల్లా సచివాలయ వెల్ఫేర్ సి.సౌమ్య మిశ్రా ద్వారా మొత్తాన్ని తీసుకున్నారన్నారు. ఉదయం 6 గంటలకే పింఛన్లు పంపిణీ చేయవలసి ఉండగా తాము ఫోన్ చేయడంతో తన భర్త పింఛన్లు పంపిణీ చేయడానికి ఉదయమే బయలుదేరి వెళ్లారని, సెల్ఫోన్ ఇంట్లో మర్చిపోయారని, భార్య సమాచారం అందించినట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం వరకు అతని సమాచారం తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.

ఉజ్వల భవితకు శ్రీ బాలాజీ కళాశాల పునాది

విశాలాంధ్ర – జేఎన్టీయూఏ: విద్యార్థుల కలల సంకల్పానికి, ఉజ్వల భవితకు శ్రీ బాలాజీ కళాశాల పునాదని ఆ కళాశాల చైర్మన్ పల్లె కృష్ణ కిషోర్ అన్నారు. మంగళవారం స్థానిక రుద్రంపేట బైపాస్ ఆలమూరు రోడ్‌లోని శ్రీ బాలా జీ ఎంసీఏ కళాశాల 24/7 ఏఐవాయిస్ అండ్ నాస్ వాయిస్ కంపెనీ ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ నియామకల్లో 200 మంది విద్యార్థులు పాల్గొ నగా 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ప్రత్యేకాధికారి శ్రీని వాసులు రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ఎంసీఏ విభాగాధిపతి కబీర్ బాష, ఎంబిఏ విభాగాధిపతి సర్ఫరాజ్ రహీమ్, పరిపాలనాధికారి ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

// సంక్షిప్త సమాచారం //

ఆలయ ఈవోగా విజయ్ కుమార్

విశాలాంధ్ర–ఉరవకొండ: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం విడపనకల్లు మండలం ఉండబండ వీరభద్ర స్వామి దేవాలయం కార్య నిర్వహణ అధికారిగా కె.విజయ్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పెన్నహెూబిలం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఈవోగా ఉన్న విజయ్ కుమార్ బదిలీపై వీరభద్ర స్వామి ఆలయ ఈవోగా వచ్చారు. ఈవో మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

ఎమ్పీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర–శింగనమల: యల్లనూరు ఎంపిడిఓ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిడిఓ కార్యాలయానికి ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేట్ గుర్తింపు లభించేలా చూడాలన్నారు. కార్యాలయం ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించా లన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఏపిఎమ్ఐపి పిడి రఘునాథ రెడ్డి, ఎంపీడీవో వీర్రాజు, వివిధ శాఖల అధికారులు, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్కౌట్ విద్యార్థులు రోల్ మోడల్‌గా ఎదగాలి

విశాలాంధ్ర–బొమ్మనహాళ్: స్కౌట్ విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించుకుని రోల్ మోడల్‌గా ఎదగాలని బొమ్మనహాళ్ ఈవోపీ ఆర్డి దాస్, టిడిపి నాయకుడు పయ్యావుల అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో స్కౌట్ విద్యార్థులకు పయ్యావుల అనిల్ కుమార్ సొంత ఖర్చులతో యూనిఫామ్ దుస్తులు ఇప్పించారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా పయ్యావుల అనిల్ కుమార్ రూ.10 వేల విలువచేసే దుస్తులను పంపిణీ చేశారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ హైస్కూల్‌కు, జూనియర్ కళాశాలకు స్పీడ్ టాయిలెట్స్ క్లీనింగ్ యంత్రాలను ఏర్పాటు చేసినట్లు పిఓపిఆర్డి దాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్, స్కౌట్ గైడ్ రాధా కుమారి, టిడిపి నాయకులు లాలు స్వామి, హైస్కూల్ చైర్మన్ నబిసాబ్, పంచాయతీ కార్యదర్శి ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం

విశాలాంధ్ర–గుత్తి: పట్టణం పెన్షనర్స్ నాయకులు పెన్షనర్స్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ స్వర్ణంబా, అదనపు కార్య దర్శి జేన్నే కుల్లాయి బాబు ఆధ్వర్యంలో మంగళవారం వృద్ధుల దినోత్సవం, రఘుపతి వెంకటరత్నం నాయుడు జయంతి కార్యక్రమంను నిర్వహించారు. ముందుగా వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఈశ్వరమ్మ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. రఘు పతి వెంకట రత్నం నాయుడు చిత్ర పటానికి పెన్షనర్స్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అదనపు కార్యదర్శి జేన్నే కుల్లాయిబాబు సెక్రెటరీ రామ్ మోహన్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్వర్ణంబా, అదనపు కార్యదర్శి జేన్నే కుల్లాయిబాబు, సెక్రెటరీ రామ్ మోహన్, వెంకట సుబ్బమ్మ, విజయ లక్ష్మి, ఈశ్వరమ్మ, వెంకటేష్, నారాయణ రెడ్డి, శామ్యూల్, హాసన్ హహమ్మద్, గోవిందప్ప, స్వామి దాస్, చెన్నారెడ్డి, నారాయణ శెట్టి పాల్గొన్నారు.

జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం

విశాలాంధ్ర–పామిడి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జనవిజ్ఞానం, ఎన్ఎస్ఎస్ యూనిట్‌ల సౌజన్యతో మంగళవారం జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్, సీఐ యుగంధర్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణ కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 18ఏళ్ళు నిండిన తరువాత ప్రతి మూడు నెలల కొకసారి రక్తదానం చేస్తుంటే తిరిగి మూడు నెలల్లో నూతన రక్తం వేగంగా ఉత్పత్తి అవుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ పోగ్రాం అధికారి వెంకటనారాయణ రెడ్డి, అభయ బ్లడ్ డోనార్స్ అధ్యక్షుడు షామీర్, మండల జనవిజ్ఞానవేదిక ప్రధాన కార్యదర్శి ఎం.ఓబిరెడ్డి, లెక్చరర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.

ఆపన్న హస్తం అందించండి

విశాలాంధ్ర–రాప్తాడు: గుండెకు జబ్బు సమస్యతో బాధపడుతున్న యువకునికి ఆపన హస్తం అందించాలని పలువురు కోరుతున్నారు. ఆత్మకూరు మండలం సనప గ్రామానికి చెందిన మంగళ శివమ్మ, వెంకటేష్ దంపతుల కుమారుడు విష్ణువర్ధన్ ఒకే ఒక కుమారుడు. ఆ యువకునికి (19) ఏళ్ల వయసుమన్ ఆరోగ్య సమస్యల వల్ల 2022లో గుండెకు ఆపరేషన్ జరిగింది. చిన్నవయసులో ఆపరేషన్ చెయ్యడం వల్ల ఎస్ఎల్ఈ అనే జబ్బు సోకడంతో ఆరోగ్యం మరింత క్షీణించి నడవలేక మంచన పడ్డాడు. యువకుని వైద్యం కోసం ఎకరాన్నర భూమి, 8 తులాల బంగారు అమ్మి వైద్యం చేయించారు. ప్రస్తుతం మోకాళ్ళ చికిత్స కోసం రూ. 4లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. మంగళవారం టీడీపీ నాయి బ్రాహ్మణ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు ఆనంద్, సాధికార జిల్లా కమిటీ రాజు, నాగరాజు, ఎంసీ తిమ్మప్ప, నూతిమడుగు తలారి నాగరాజు ఆర్థిక సహాయం అందించారు. ఆ కుటుంబం ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా సామాజిక సేవా దృక్పథం ఉన్నవారు వైద్యం కోసం తోచిన సాయం చేసి మానవత్వాన్ని చాటుకోవాలని ఆ యువకుని తల్లిదండ్రులు కోరుతున్నారు. సాయం చేయదలచిన వారు అకౌంట్ నెంబర్ 021710100029145, ఎం.వెంకటేసు, ఐఎఫ్ఎస్సీ కోడ్ నంబరు యూబీఐ 802174కు లేదా ఫోన్ పే నంబరు 9000682700కు అమౌంట్ పంపవలసిందిగా కోరుతున్నాము.

విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడి సన్మానం

విశాలాంధ్ర–ఉరవకొండ: ండలం కౌకుంట్ల గ్రామానికి చెందిన రవి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ గుంతకల్లు డివిజన్ విజిలెన్స్ కమిటీ సభ్యులుగా నియామకం కావడంతో మంగళవారం పట్టణంలో తోపుడు బండ్లు యూనియన్ కార్మికులు కౌకుంట్ల రవిని ఘనంగా సన్మానించారు. దళిత, బడుగు, బలహీన వర్గాలు, కార్మికుల సంక్షేమం కోసం రవి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తోపుడు బండ్ల యూనియన్ నాయకులు గంగాధర్, చక్రధర్, చెన్న రాయుడు మరియు సభ్యులు ధనంజయ, ఎర్రి స్వామి, రాజు గోపాల్, తిప్పయ్య, కార్మికులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, బుధవారం 02, అక్టోబర్ 2024

ప్రజలకు చేసిన సేవలే ఉద్యోగికి మంచి గుర్తింపు

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజలకు చేసిన సేవలే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి మంచి గుర్తింపు తెస్తుందని బదిలీ అయినా ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో వీడ్కోల సభను ఏర్పాటు చేశారు. ఈ వీడ్కోలు సభకు ముఖ్యఅతిథిగా ఎన్డీఏ కార్యాలయ, మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబుతో పాటు డిఐలు మురళీకృష్ణ శామ్యూల్ బాబు, డిఏఓ. కతిజున్ కుబ్రా పాల్గొన్నారు. అనంతరం డిఏఓ కతి జూన్ కుబ్రా, రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏడు మండలాల ఎమ్మార్వోలు నటశేఖర్, మునుస్వామి, భాస్కర్ రెడ్డి, స్వర్ణలత, రమాదేవి, సురేష్ బాబు జమీనుల్లా ఖాన్ మాట్లాడుతూ ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి ఎన్నికల నిమిత్తం ధర్మవరంకి రావడం ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో వారికి వారే సాటిగా ఉంటూ ఉన్నతాధికారుల వద్ద మంచి గుర్తింపును పొందడం జరిగిందన్నారు. అదేవిధంగా రెవెన్యూ డివిజన్ పరిధిలో దీర్ఘకాలిక పెండింగ్లో ఉన్న రెవెన్యూ సమస్యలను జిల్లా కలెక్టర్లతో చర్చించి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపడం సంతోషించ దగ్గ విషయమని తెలిపారు. బదిలీలు అనేది ప్రభుత్వ ఉద్యోగులకు సర్వసాధారణమని, ఆ బదిలీగా వచ్చినప్పుడు ప్రజలకు చేసిన సేవలు తగిన ప్రాధాన్యతను ఇస్తాయని తెలిపారు. తదుపరి వెంకట శివరామిరెడ్డి మాట్లాడుతూ తాను ఎన్నికల నిమిత్తం ధర్మవరంకు రావడం నా అదృష్టంగా భావిస్తానని, అందరి అధికారులు సిబ్బంది సహాయ సహకారములతో ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడం తనకెంతో గర్వంగా ఉందన్నారు.

పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర-లేపాక్షి : కూలి, నాలీ బతుకులతో జీవనం చేసుకుంటూ ప్రభుత్వ భూమిలో నాడు గుడిసెలు వేసు కుని జీవిస్తున్న ప్రతి పేదకు ఇంటి పట్టా మంజూరు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి శివప్ప అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక తహసీల్దార్ కార్యాల యంలో సీపీఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ సౌజన్య లక్ష్మికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు తహశీల్దార్‌తో మాట్లాడుతూ 1954లో తాత్కాలిక పట్టాను అధికారులు అందజేశారని ఆ భూమి అన్యాక్రాంతమైతే 2013లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలు గుడ సెలు వేసుకొని ప్రస్తుతం గృహాలు ఏర్పాటు చేశారన్నారు. లేపాక్షిలోని పిల్లిగుండ్ల కాలనీ సర్వేనెంబర్455-2లో 1.15 సెంట్లు భూమి విషయంలో అక్రమ రిజిస్ట్రేషన్‌తో పాటు గత తాసిల్దార్ ద్వారా చెందిన రియల్ ఎస్టేట్ పాసు పుస్తకాలు పొందడంపై హైకోర్టులో వ్యాజ్యం జరుగుతుందన్నారు. ఎన్నిసార్లు కార్యాలయాలు చుట్టూ తిరిగిన తిరిగిన పేదల కాళ్లు అరిగిపోయాయని, అధికారులు మాత్రం పట్టాలు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా కాలనీ పరిశీలించి గృహాలు నిర్మించుకొని జీవనం చేస్తున్న పేదలకు పట్టాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో న్యాయ పోరాటానికి సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి గౌతమ్ కుమార్, గుల్జర్ అనిత, రోజా, కాలనీవాసులు పాల్గొన్నారు.

లక్ష్మీ చెన్నకేశవ స్వామి శరణ్యవరాత్రుల మహోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో దసరా శరన్నవ రాత్రుల మహోత్సవ వేడుకలు ఈనెల 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటేశులు, అర్చకులు కోనేరా చార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్ చక్రధర్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ శాశ్వత వంశపారంపర్య ఉభయ దాతలుగా జగ్గా వంశీయులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ధర్మారం ఎమ్మెల్యే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి కూడా పాల్గొంటారని తెలిపారు. ఈ నెల 3న రాజ రాజేశ్వరి దేవి అలంకారము, 4న మహాలక్ష్మి, 5న లక్ష్మీనరసింహస్వామి, 6న అన్నపూర్ణేశ్వరీ దేవి, 7న రంగనాయకుల స్వామి అలంకారం, 87న లలితా దేవి స్వామి, 97న వరాహ నరసింహస్వామి, 10న శ్రీ దుర్గా దేవి, 11న శ్రీకృష్ణ అలంకారములతో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. ఈనెల 12వ తేదీన చివరి రోజున గ్రామసభ అలంకరణ ఉంటుందని తెలిపారు. కావున ఈ వేడుకలకు అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

సేంద్రీయ ఎరువులనే వాడాలి

విశాలాంధ్ర - అగళి : మండలంలోని హెచ్‌డి హళ్లి, వి.బ్యాడిగేర గ్రామ రైతు సేవా కేంద్రాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టారు. మండల వ్యవసాయ అధికారి హెచ్.శేఖర్ నాయక్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వైపు రైతులందరూ ఆశక్తి చూపాలని, రసాయనక ఎరువుల వినియోగం తగ్గిస్తూ సేంద్రీయ విధానాన్ని అవలంబించాలని, తద్వారా మంచి పంటలు పండుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణప్ప, నాయకులు మంజునాథ్, రాజన్న, చలపతి, భూతరాజు, వి.బ్యాడిగెర గ్రామ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, జడ్పీఎస్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య, భోజనాన్ని అందించాలి

విశాలాంధ్ర - హిందూపురం: పరిగి మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి కోరారు. మంగళవారం ఎంఈఓ లక్ష్మీదేవికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, పరిగి మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనాన్ని అమలు చేయాలని, వీలైనంత తొందరగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సమస్యలు పరిష్కరించి, పేద విద్యా ర్థులకు న్యాయమైన విద్యా భోజనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు గోఫి, గిరీష్, జైద్ అమీన్, ఆరిఫ్, అశోక్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర -అమడగూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్ష యందు అమడుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు హృతిక్ రెడ్డి, యశ్వంత్ రాయల్, భరత్ కుమార్ మొదటి స్థానంలోనూ జెకె పల్లి పాఠశాలకు చెందిన విద్యార్థులు ద్వితీయ స్థానంలోనూ, ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ బాబు తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణలో సైన్సు ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, రామ్మోహన్, అనిత, ఎజాఖాన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభివృద్ధి చరిత్రలో నిలుస్తాది

విశాలాంధ్ర-పెనుకొండ: రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 12, వార్డు 13వ వార్డులో వరుసగా ఇంటి వద్దకే వచ్చి, 1తారీఖునే పింఛన్‌లను బీసీ సంక్షేమ చేనేత జౌళిశాఖ మంత్రి సవితమ్మతో పాటు ఉద్యోగులు, స్థానిక నేతలు పాల్గొని పంపిణీ చేశారు. అనంతరం మంత్రి ఫించన్ దారులతో మాట్లాడారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవగానే ఇచ్చిన మాట ప్రకారం ఫించన్ పెంచాడని, రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపడం మొదలెట్టాడని, సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసి చూపిస్తున్నాడన్నారు. కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు, పట్టణ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్, రమణమ్మ, నంజుండ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతీ విద్యార్థి ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకోవాలని, తద్వారా మూఢ నమ్మకాలను నిర్మూలించాలని ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన మండలస్థాయి పరీక్షల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ శాస్త్రవేత్తల ప్రాణ త్యాగం వల్లనే నేడు శాస్త్ర విజ్ఞానం అందించిన ఫలితాలను మనం అనుభవిస్తున్నామన్నారు. గెలీలియో, కోపర్నికస్, బ్రూనో లాంటి వాళ్ల త్యాగాల ఫలితంగా సూర్యకేంద్రక సిద్ధాంతం సత్యమని తేలిందన్నారు. మత చాందస వాదుల దాష్టీకానికి ఎంతో మంది శాస్త్ర వేత్తలు బలికావడం బాధాకరమన్నారు. డాక్టరు, ఇంజనీర్ మాత్రమే కాకుండా శాస్త్ర పరిశోధనల వైపు ఆలోచించాలన్నారు. అనాదిగా వస్తున్న మూఢనమ్మకాలను విడిచిపెట్టి ఆధునిక, శాస్త్రీయ సమాజం నిర్మించడానికి విద్యార్థులే ముఖ్యమైన పాత్ర పోషించాలన్నారు. జెవివి జిల్లా ప్రధనకార్యదర్శి డాక్టర్ ఆదిశేషు మాట్లాడుతూ వందల వేల కిలోమీటర్లు ప్రయాణించి గురి తప్పకుండా లక్ష్యాన్ని చేదించగల మిస్సైల్స్‌ను, జలాంతర్గాములను తయారు చేసిన సైన్స్ ఒక వైపు వుంటే, అదే సైన్స్‌ను ఉపయోగించుకుని మూఢనమ్మకాలను వ్యాప్తి చెయ్యడం శోచనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో నరేంద్ర బాబు, ఖలందర్ సైన్స్ ఉపాధ్యాయులు, గోపి, శేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

సాయం అందించిన నాగార్జున ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరం: ఇటీవల విజయవాడలో వచ్చిన వరదకు విజయవాడ ప్రజలు అష్ట కష్టాలు పడి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలు, వ్యాపారస్తులు, స్వచ్ఛంద సేవా సంస్థలు పలు రకాలుగా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు. ఇందులో భాగంగానే పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల శ్రీ నాగార్జున ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి విజయవాడ వరద బాధితులకు ఆదుకునేందుకు తమ వంతుగా పదివేల రూపాయల చెక్కును జాయింట్ కలెక్టర్‌కు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ రాష్ట్రంలో వరదలు రావడం వల్ల అనేక రకాలుగా ప్రజలు తినడానికి, ఉండడానికి, బట్టలను కోల్పోవడం జరిగిందని, అలాంటి వారిని ఆదుకోవడం అందరి బాధ్యత అని, మానవతా దృక్పథంతో తాము తమ ఆర్థిక సహాయాన్ని అందించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటికకు రోడ్డు సౌకర్యం కల్పించండి

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని పాలసముద్రం గ్రామంలోని దళితుల స్మశాన వాటికకు రోడ్డు సౌకర్యం లేక దళితులు ఎవరైనా చనిపోతే నీటి గుంటలో వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వెంటనే కల్వర్టును నిర్మించి రోడ్డు సౌకర్యం కల్పించా లని టీడీపీ నాయకులు కోరారు. మంగళవారం తహశీల్దార్ మారుతికు పాల సముద్రం టీడీపీ నాయకులు సమస్యలు తెలపడంతో పాటు వినతిపత్రం సమ ర్పించారు. పాలసముద్రం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయించా లని కోరారు. బెల్లాల చెరువు చంద్ర, క్లస్టర్ ఇన్చార్జిమనోహర్, మండల ఉపాధ్యక్షుడు మూర్తి, పుర్రోళ్ళ ఆదినారాయణ, కాటేపల్లి అంజి, మల్లికార్జున, ఉదయ్, లెజండ్ శీన,శంకర, సుధాకర్, లింగప్ప పాల్గొన్నారు.

ప్రతి పేదోడికి ఉచిత వైద్యం

విశాలాంధ్ర-పుట్టపర్తి: శ్రీ భగవాన్ సత్యసాయి బాబా ఆశీస్సులతో ప్రతి ఒక్క పేదకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందిస్తోందని సత్యసాయి ట్రస్టు సభ్యులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో సత్యసాయి బాబా ఉండడం వల్ల ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న పుణ్య ఫలితమే అన్నారు. ఎంతో ఖరీదైన వైద్య సేవలను గ్రామ స్థాయికి తీసుకొచ్చి నిరుపేదలకు అందిస్తున్న సత్యసాయి ట్రస్టు సభ్యులను ఆమె అభినందించారు. ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు మండల కన్వీనర్ విజయ కుమార్, టీడీపీ నాయకులు ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎంపిపి శ్రీరామ రెడ్డి, బోమ్మయ్య, గంగిరెడ్డి ,దేవా ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేష్, ఉపాధ్యాయుడు నర్సిరెడ్డి, సత్యసాయి ట్రస్టు సభ్యులు ఆంజనేయులు, సత్యసాయి టస్ట్ సభ్యులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా కానిస్టేబుల్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఆల్ ఇండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ విభాగం యోగ మహిళ పోటీల్లో కాంస్య పతకం సాధించిన మహిళా కానిస్టేబుల్ మంజమ్మను జిల్లా ఎస్పీ వి.రత్న అభినందించారు. హిందూపురం గ్రామీణ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ మంజమ్మ, చండీఘడ్ రాష్ట్రంలోని భిలాయి పట్టణంలో జరిగిన ఆల్ ఇండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ యోగ మహిళ పోటీల్లో మంజమ్మ పాల్గొని ప్రతిభ కనబరిచి మూడో స్థానంలో నిలిచారు. మంగళవారం ఎస్పీ చాంబర్లో మంజమ్మ తను సాధించిన పతకంతో వచ్చి జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు అందుకున్నారు. మంజమ్మ పతకం సాధించి రాష్ట్రస్థాయిలో జిల్లా పోలీస్ ప్రతిష్టను పెంచిందని మంజమ్మను ప్రత్యేకంగా అభినందించడంతో పాటు నేషనల్ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించాలని, ఆకాంక్షిస్తూ రివార్డుకు ఎంపిక చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. పుట్టపర్తి ఇన్చార్జి డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు, ఎస్బి సిఐ, బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆర్ఐ వలి, డిసిఆర్బి సిఐ, శ్రీనివాసులు, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్,సిబ్బంది ఉన్నారు.

ప్రజల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-కొత్తచెరువు: ప్రజల సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లెరఘునాథ్ రెడ్డి తెలి పారు. మండల పరిధిలోని కొడవగాని పల్లి, మైలేపల్లి, నాగిరెడ్డి పల్లి, కొత్తచెరువులోని ఎస్సీ కాలనీలో, మంగళవారం ఉదయం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో వృద్ధులకు వితంతువులకు దివ్యాంగులకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ప్రజలకు దశలవారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా అధికార ప్రతినిధి ఎస్.శ్రీనివాసులు, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, కన్వీనర్ రామకృష్ణ, టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ, సప్లయర్ ఆది, కిరణ్, వెంకటేష్, సుబ్రహ్మణ్యం, కాంటాక్ట్ లక్ష్మీనారాయణ, మాధవి పాల్గొన్నారు.

// సంక్షిప్త సమాచారం //

నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-రొళ్ల: దసరా మహోత్సవాల్లో భాగంగా బుధవారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు సూర్యనారాయణచారి తెలిపారు. మండల పరిధిలోని చారిత్రాత్మక ప్రదేశమైన రత్నగిరి గ్రామంలో వెలిసిన శ్రీ కొల్లాపూరి దేవి మహాలక్ష్మి అమ్మవారి ఆలయాల్లో శరన్నవరాత్రి ఉత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాల సందర్భంగా అమ్మవారు రోజు ఒక రూపం అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని తెలిపారు. గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాలతో పాటు సమీప కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోనున్నారు. భక్తుల సౌకర్యాలతో ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు ఏర్పాటు పూర్తి చేశారు. ఈ ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకుంటే సకల ప్రాప్తి సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే చాకల వీధిలో నివాసముంటున్న చాకలి శివయ్య (56), మంగళవారం వారి ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నాడు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పెనుగొండ రోడ్డు నందు ఇస్త్రీ బంకు పెట్టుకుని కుటుంబాన్ని పోషించుకునేవాడు. కొంతకాలంగా అనారోగ్యానికి గురి కావడంతో మానసిక స్థితి సరిగా లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని మృతి చెందాడు. కాలనీలోని ప్రజలు గమనించి పోలీసులకు సమాచారాన్ని అందించారు. సీఐ ఇంధర పరిశీలించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఆమె తెలిపారు.

ఘనంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామంలో పీర్ల చావిడి దగ్గర ఘనంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవం నిర్వహించుకోవడం జరిగిందని డాక్టర్ సత్య నిర్ధారన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్, రోటరీ బెంగళూరు నుండి సోమల రాజు ఫౌండేషన్ ప్రతినిధులు, డాక్టర్ నరసింహులు పాల్గొని వేడుకలు యొక్క ప్రాధాన్యతను వారు వివరించారు. వృద్ధులకు ఎటువంటి ఖర్చు లేకుండా వృద్ధుల సామాజిక ఆరోగ్య రంగంలో తీసుకురావలసిన మార్పులు గురించి తెలిపారు. ప్రతి మున్సిపల్ వార్డు నందు ఔషధ రహిత వృద్ధుల సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు శివయ్య జై సింహా, జయరాం రెడ్డి, వెంకటేష్, మాల్యవంతం గ్రామ ప్రజలు, స్వచ్ఛంద సేవా సంస్థలు పాల్గొన్నారు. తదుపరి అవార్డు గ్రహీత డాక్టర్ సత్య నిర్ధారన్‌ను ఘనంగా సత్కరించారు.

ద్విచక్ర వాహనం ఢీ.. ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని గుడ్డుగురికి గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం ఢీ కొట్టి ఇరువురికి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. గుడ్డగురికి గ్రామానికి చెందిన లక్ష్మీదేవి (57) ఆవినకుంట గ్రామానికి చెందిన దిలీప్ (20)లు ఇరువురు రొళ్ల వైపు నుండి ఒక ఎలక్ట్రిక్ వాహనంపై గుడ్డగురికి వైపు వస్తుండగా అగళి ఎస్సీ కాలనీకి చెందిన నటరాజు(35), కర్ణాటక రాష్ట్రం జి.డి పాళ్యం గ్రామం నుండి రొళ్ల వైపుకు వెళుతున్న సమయంలో ఇరువురు ఢీకొట్టాడు. స్వల్ప గాయాలు కావడంతో గమనించిన స్థానికులు వెంటనే రొళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం కర్ణాటక రాష్టం శిర ఆసుపత్రికి తరిలించారు.

ప్రభుత్వ చౌక ధాన్యం దుకాణాలు ప్రారంభం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఏడవ వాడు శివానగర్ లోని పేరూరు శ్రీనివాసులు, 36వ వార్డు కొత్తపేటలోని చంద్రశేఖర్, 37వ వార్డు మారుతీ నగర్ లోని బెస్త శ్రీనివాసులు, 23వ వార్డు సాయి నగర్‌లోని యాదిండి వెంకటేష్, 30 వ వార్డు దుర్గా నగర్‌లోని తలారి ప్రతాప్ వీరందరికీ ప్రభుత్వ చవుక దుకాణములు అనుమతి కావడంతో, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి చౌక దుకాణాలకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులకు అన్ని రకాలుగా ప్రభుత్వం సరఫరా చేసిన సరుకులు ఎటువంటి అవకతవకలు ఉండకుండా పంపిణీ చేయాలని, దీంతో ప్రభుత్వానికి మంచి పేరును తెచ్చేలా కృషి చేయాలని తెలిపారు. తదుపరి ప్రభుత్వ చౌక దుకాణదారులు చిలకమ్మకు కృతజ్ఞతలను తెలియజేశారు. తదుపరి కొత్తపేట నందు వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లను వారు అందజేశారు. లబ్ధిదారులతో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్‌లు పంపిణీ చేస్తున్నామన్నారు.

పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని రాళ్ళపల్లి, కేకాతి గ్రామాలలో మడకశిర ఎంఎల్ఏ ఎంఎస్ రాజు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన పలువురు తాగునీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు, డ్రైనేజ్ వ్యవస్థ సరింగా లేదని వారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఎంపీడీవో రామారావు, పంచాయతీ కార్యదర్శి రాజన్న, మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, మాజీ సర్పంచ్ శ్రీనాథ్, జంబలబండ రవి, మాజీ ఎంపీటీసీ నజీర్, వైస్ సర్పంచ్ నాగేంద్ర, కొంకల్లు కృష్ణమూర్తి, తిమ్మాలాపురం భీమరాజ్, లక్ష్మీ నరసప్ప, బూదిపల్లి జయరామప్ప, రామ చంద్ర, నటరాజు, వెంకటరమణ, మాస్ తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రథమ స్థానం సాధించిన కాకతీయ విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని స్థానిక ఎన్జీవో హోమ్‌లో జరిగిన జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నందు మండల స్థాయిలో ప్రైవేట్ స్కూల్ విభాగంలో ధర్మవరం పట్టణానికి చెందిన కాకతీయ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంను కైవసం చేసుకున్నారని కాకతీయ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరెస్పాండెంట్ సెట్టిపి నిర్మలాదేవి తెలిపారు. మండల స్థాయిలో ప్రైవేట్ పాఠశాలల విభాగంలో దాదాపు 20 ప్రైవేటు పాఠశాలలు పాల్గొనగ, కాకతీయ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు లిఖిత, అంజుమ్, జస్వంత్ రెడ్డి 40, 34 మార్కులు సాధించి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ స్థానంలో నిలిచి, జిల్లా స్థాయి పోటీ లకు అర్హత సాధించడం హర్షనీ యుమన్నారు. పాఠశాల కరస్పాం డెంట్ శెట్టిపి నిర్మలా దేవి, డైరెక్టర్లు శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి, శెట్టిపి పద్మ, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగం

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వం ఏర్పాటు చేసిన పొలం పిలుస్తోంది అనే కార్యక్రమం రైతులందరికీ అనేక రకాలుగా ఉపయోగపడుతుందని మండల వ్యవసాయ అధికారి ముస్తాఫా అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని చిగిచెర్ల, ఉప్పు నేసినపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంను నిర్వహించారు. ఈ గ్రామాలలో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలు మరియు కెవికె శాస్త్రవేత్త కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని తెలిపారు. చిగిచెర్ల గ్రామంలో రైతు రాఘవరెడ్డి, కంది పంటలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పు నేసిన పల్లి సర్పంచ్ ముత్యాలప్ప నాయుడు, చిగిచెర్ల ఓబిరెడ్డి, రాఘవరెడ్డి, సిరికల్చర్ టెక్నికల్ ఆఫీసర్ బాబయ్య వీహెచ్ఏ భార్గవ్, ఏఈఓ అశ్విని, పశువైద్యులు శేఖర్, ఏపీ సీఎంఎఫ్ కోఆర్డినేటర్ ఆదినారాయణ, రైతులు శిల్ల ఆనంద, గణేష్ రెడ్డి, రవిప్రకాష్, ఆనంద, శ్రీనివాసులు, తదితర రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వం దోచుకోవడం, దాచుకోవడమే.. అభివృద్ధి శూన్యం



విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధిలోని తురుకులా పట్నం గ్రామములో మంగళవారం పెన్షన్ పంపిణీ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ. అనంతరం ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి చేసింది శూన్యమన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడవాలంటే సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడుకి కూటమి పార్టీలకు పూర్తి అధికారం అందించారని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చేదిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థలకు 1,452 కోట్లు ఇచ్చి పంచాయతీల గ్రామాభివృద్ధికి పరిశుభ్రతకు చేయూత నిచ్చామన్నారు. మండల కన్వీనర్ నరహరి, మాధవ నాయుడు, చంద్రమౌళి, నరసింహులు, ట్రైలర్ ఆంజనేయులు, నరసింహులు, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పిడుగు బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు

విశాలాంధ్ర-గోరంట్ల: ఇటీవల మండల పరిధిలోని దిగువ గంగంపల్లి తాండాలో ఆదివారం తెల్లవారు జామున అకాల వర్షం కారణంగా పిడుగు పాటుతో ఒకే కుటుంబంకు చెందిన దాశరథ నాయక్, దేవీ భాయి భార్యాభర్తలు ఇద్దరూ మృతి చెందారు. దీంతో మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షురాలు, నియోజకవర్గం సమన్వయకర్త ఉషాశ్రీచరణ్ మండల నాయకులతో పాటు గిగువ గంగంపల్లి గ్రామానికి చేరుకుని దాశరధి నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి, మరణించిన వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కన్వీనర్ వీర నారాయణ రెడ్డి, పట్టణ కన్వీనర్ మెదర్ శంకర, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, అగ్రీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ నార్సింపల్లి పివి శివారెడ్డి, సింగిల్‌గా విండో అధ్యక్షులు రఘురామి రెడ్డి, హరినాథ్ రెడ్డి, జయా రెడ్డి పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 02, అక్టోబర్ 2024

ఆరోగ్య, ఆశా కార్యకర్తలతో సమావేశం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైద్యులు రామ్ కుమార్, పరమేశ్వరులు అధ్యక్షత వహించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న గర్భిణీ, బాలింత, శిశువుకు సంబంధించిన ఆర్‌సిహెచ్ సర్వీసెస్ గురించి పెండింగ్లో ఉన్నటువంటి పీఎంఈవై అప్లికేషన్లు త్వరగా ఆన్లైన్లో పొందువరచాలన్నారు. శిశువుకు వ్యాక్సినేషన్ జరిగిన తర్వాత సంబంధించినది యువిన్ పోర్టల్‌లో పొందుపరచవలనని ఆరోగ్య సిబ్బందికి ఆదేశించారు, అనంతరం తాడపత్రి సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ వర్షాకాల సీజన్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా వెక్టార్ కంట్రోల్, డ్రైడే ఫ్రైడేలు విధిగా కచ్చితంగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ జుబేదా, పీహెచ్‌ఎన్ వెంకటలక్ష్మి, సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడు, ఏం ఎల్ హెచ్ పీలు, ఏఎన్‌ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమ పాలన

విశాలాంధ్ర-బుక్కపట్నం: ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల ప్రభుత్వంగా కొనసాగుతోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సుందరయ్య కాలనీ, లబ్ధిదారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పింఛన్ల అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసి తీరుతామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుంటారని తెలిపారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో బటన్ నొక్కడం తప్పితే ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంత కష్టమైన ఈ కూటమి ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని అన్నారు. టీడీపీ వందరోజుల పాలనలో పింఛన్లు పెంపు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, దీపావళికి మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా రవాణా సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమించి కష్టపడతారని అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం అని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మలిరెడ్డి, సా మకోటి ఆదినారాయణ, గోపాల పురం గంగాధర్, చెన్న కృష్ణ, వెంకట నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ సాకే యశోద, బాలు, రామకృష్ణ, దాసరి శ్రీనివాసులు, సంజీవ రాయుడు, లావణ్య గౌడ్, స్టోర్ డీలర్లు సుధీర్, మంజు, కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-తాడిపత్రి: యల్లనూరు మండలంలోని బొప్పేపల్లి గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని, రైతులకు మేలు చేసేందుకోసం వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు సమష్టిగా పనిచేయాలన్నారు. రైతులకు వ్యవసాయంలో మంచి దిగుబడులు సాధించేందుకోసం పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు కల్పించాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన పంటలు, సేంద్రియ వ్యవసాయం గురించి రైతులకు తెలిపారు. క్షేత్రస్థాయిలో రైతులతో ఇంటరాక్ట్ కావడం ద్వారా వారి సమస్యలు తెలుస్తాయని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి, ఆర్డీఓలు, తహసిల్దార్లు అందరూ పాల్గొనాలని ఆదేశాలు జారీచేశారు. నాణ్యమైన కార్యక్రమాలు నిర్వహించి రైతులతో ఇంటరాక్ట్ కావడం చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద సగం మంది కూలీలు పనులకు వెళ్లడం లేదని, కూలీలు పనులకు వెళ్లేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, మండల ప్రత్యేక అధికారి, ఏపిఎమ్‌ఐపి పిడి. రఘునాథ రెడ్డి, ఏడిఏ చంగల్ రాయుడు, కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి.మల్లేశ్వరి, ఏవో రామకృష్ణ, ఏపీడి వెంకటరత్నం, ఎంపీడీవో వీర్రాజు, డిప్యూటీ తహశీల్దార్ భాష, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు టీ షర్టు పంపండి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం మండలంలోని కస్తూరిబా పాఠశాలలోని క్రీడలో పాల్గొనే విద్యార్థులకు టీ షర్టు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగల్లి రాజు దంపతులు పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదివి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు తిప్పేస్వామి, వన్నూరు స్వామి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పింఛన్‌దారులకు పండుగ వాతావరణం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం మండ లంలోని ఓబులాపురం గ్రామంలోని పెన్షన్ దారులు మంగళవారం పింఛన్‌దారుల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఒకటో తేదీ కావడంతో ఎంతగా ఎదురు చూస్తున్నా పెన్షన్ రావడంతో వాళ్ళ ఇంటిలో పండుగ వాతావరణం ఏర్పరచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భించే బసప్పా, కందర్ తిప్పేస్వామి, రాజు, ఎద్దారి మహేష్, వన్నూర్ స్వామి, బేనకల్ తిప్పేస్వామి, శివప్ప, తహసీల్దార్ అనిల్ కుమార్, పంచాయతి కార్య దర్శి హైమా వతి, ఏఎన్‌ఎం శ్రావణి కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

విశాలాంధ్ర- గుడిబండ: మండల పరిధిలోని రాళ్ల పల్లి, శంకరగల్లు గ్రామాలలో వ్యవ సాయ శాఖ ఆధ్వ ర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ పాల్గొని ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో తమ పంటలను కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు కంది, వేరుశనగ, పంట పొలాలను సందర్శించి వాటి పట్ల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలు గురించి వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వీర నరేష్, సెరికల్చర్ అధికారి ముత్తప్ప, రైతు సేవ కేంద్రం అధికారి,ప్రసన్న,నరేష్ వెటర్నరీ అసిస్టెంట్ ప్రసాద్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛతాహీ సేవపై వ్యాసరచన

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కళ్యాణదుర్గం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో 15 రోజులు పాటు ఎన్‌ఎస్‌ఎఫ్ పిఓ డాక్టర్ కె.శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన స్వచ్ఛతే ఈ కార్యక్రమం రోజుకు ఒక కార్యక్రమం చొప్పున పట్టణంలో పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ రహిత సమాజం, ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకం చేపట్టడం, పర్యావరణాన్ని హాని కలిగించే చర్యలు చేపట్టకుండా ఉండడం, కళాశాల ఆవరణంలో పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమాలు, మురికివాడలో పరిశుభ్రత పైన ప్రజల్లో చైతన్యం కల్పించడంపై అవగాహన కార్యక్రమాలు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు నిర్వహించడం జరిగినది. చివరి రోజు 15 వ రోజు స్వచ్ఛతేహి సేవపై మీ అనుభవాలు అనే అంశంపై వ్యాసరచన నిర్వహించడం జరిగినది. ఇందులో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎఫ్ అధికారులు డా.కె.శ్రీధర్, రవిశంకర్, అధ్యాపకులు లక్ష్మీనారాయణ ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-యాడికి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ అండర్-14 విభాగంలో యాడికి స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ విద్యార్థి మణికిశోర్ ఎంపికైనట్లు పాఠశాల మేనేజ్‌మెంట్ నాగేంద్ర తెలిపారు. మంగళవారం తాడిపత్రిలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి కబడ్డీ పోటీలలో మణి కిషోర్ మంచి ప్రతిభను కనపరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన మణి కిషోర్ ను పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

నేడు స్వచ్ఛ తాహీ సేవా కార్యక్రమం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం స్వచ్ఛ తాహి సేవా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో బారాన్ సాహెబ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ చేతన్ విచ్చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

మెగా రక్తదాన శిబిరంకి భారీ స్పందన

విశాలాంధ్ర-యాడికి: నేడు జాతీయ రక్తదాతల దినోత్సవం, సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక, యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సహకారంతో మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడి వద్ద ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరం భారీ స్పందన వచ్చిందని సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక విలేఖరి ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 88 యూనిట్ల రక్తాన్ని సేకరించామని భారీ ఎత్తున స్పందన లభించినందుకు రక్త దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని యాడికి మే ఐ హెల్ప్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ తెలిపారు. రక్తదాన కార్యక్రమంలో సేకరించిన రక్తాన్ని యూనిట్‌లని అనంతపురం గవర్నమెంట్ బ్లడ్ బ్యాంకుకు అందజేయబడుతుందని సేవ బ్లడ్ సెంటర్ తాడిపత్రి పేరి అశోక్ కుమార్ తెలియజేశారు. రక్తదాన కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది డాక్టర్ పెనుగొండ శివకుమార్, టెక్నికల్ సూపర్వైజర్ పేరి విజయ్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ పవన్ కుమార్, పేరి అశోక్ కుమార్, సుమిత్ర,స్వప్న, సూర్య వెలుగు జాతీయ దినపత్రిక యాడికి విలేఖరి ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, మహేంద్ర కాయపాటి నరేష్ యాదవ్, యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ, చందగాని ధృవ నారాయణ, బడిగించల వేణు, సాయివరపు నాగరాజు, చింతా నరసింహ, సిద్ధపటం తిరుమలరెడ్డి, మెటికల చెన్నయ్య, సాకరే శంకరప్ప, గాంధీజీ స్కూల్ రామ మోహన్, కావలి సుధాకర్ వేదుకాపుర ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత : డీఎంహెచ్‌వో

విశాలాంధ్ర-అనంతపురం: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి అక్టోబర్ రెండో తారీఖు సందర్భంగ స్వచ్ఛభారత్ కార్యక్రమం మహాత్ముని ఆశయాలకు అనుగుణంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం, ఆవరణము నందు, డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ఈ బి దేవి. మరియు సిబ్బంది ఆవరణము నందు ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను తీసివేసి శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా డి యం హెఛ్ ఓ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత మనందరి బాధ్యతని పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన జీవితం గడపడానికి అవకాశం ఉంటుందని తెలియపరిచారు పరిసరాలు పరిశుభ్రత వల్ల అంటువ్యాధులతో పాటు అనేక రకాలైన వ్యాధులు నివారించవచ్చని అలాగే దోమల నివారణ సాధ్యపడుతుందని దోమల వల్ల వచ్చే వ్యాధులను కూడా అరికట్టవచ్చని తెలియపరిచారు .స్వచ్ఛమైన నీరు గాలి, వాతావరణం మానవుని ఆరోగ్యానికి మూలమని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డా.సుజాత, డా.యుగంధర్ ,డా అనుపమ జేమ్స్, డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ రవి శంకర్, డాక్టర్ గంగాధర్ రెడ్డి, ఏవో గిరిజ మనోహర్ రావు, ఎస్‌ఓ మహమ్మద్ రఫీ, డెమో త్యాగరాజు,డిప్యూటీ హెచ్ ఈ ఓ గంగాధర్, విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, కిషోర్ ,లక్ష్మన్న, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ పరీక్షలు

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం మహర్షి దయానంద గురుకుల పాఠశాల లో మంగళవారం జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు పివి రామి రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల మండల స్థాయిలో రాణించిన విద్యార్థులకు మండల స్థాయి జన విజ్ఞాన వేదిక పరీక్షలు నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రంగన్న, జిల్లా అధ్యక్షులు పి.వి.రామిరెడ్డి, మండల అధ్యక్షులు రామాంజనేయులు,జిల్లా నాయకులు దేశాయి నాగరాజు, శ్రీధర్ గౌడ్, కోశాధికారి సీతానంద,ఏపీ బీసీ సంఘం రాష్ట్ర ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేఈ సురేష్ జిల్లా స్థాయికి ఎంపికైన వారిలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు సాయి ధీరజ్,నందిని,హితేష్ వర్ధన్, ప్రైవేటు పాఠశాల నుంచి మహర్షి దయానంద గురుకుల పాఠశాల విద్యార్థులు దీక్షిత సాయి,వెంకటేష్, కార్తీక్ విద్యార్థులకు విజేతలుగా గెలుపొందినట్లు జిల్లా మండల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రంగన్న, జిల్లా అధ్యక్షులు పి.వి.రామిరెడ్డి, మండల అధ్యక్షులు రామాంజనేయులు, జిల్లా నాయకులు దేశాయి నాగరాజు, శ్రీధర్ గౌడ్, కోశాధికారి సీతానంద,ఏపీ బీసీ సంఘం రాష్ట్ర ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేఈ సురేష్, ఏపీ బీసీ స్టేట్ సంఘము నాయకులు శ్రీనివాసులు, శ్రీనివాస్ యాదవ్, శివ, మహర్షి పాఠశాల కరస్పాండెంట్ వేదమూర్తి, విద్యాధర్, ప్రిన్సిపాల్ జాన్, మోడల్ కళాశాల ప్రిన్సిపల్ ఉషారాణి, పట్టణంలోని అన్ని పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో సలహాలు

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం ఉరవకొండ మండలం చిన్న ముష్టూరు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, హార్టికల్చర్ అధికారి నెట్టికంటయ్య, ఉరవకొండ మండల వ్యవసాయ అధికారి శుభకర్ పాల్గొన్నారు. రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ కంది పంటలో ప్రస్తుతం మరూకా మచ్చల పురుగు,శనగ పచ్చ పురుగు అక్కడక్కడ కనబడుతోందన్నారు. ప్రస్తుతం రబీ సీజన్ ప్రారంభం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం 25శాతం రాయితీపై పప్పు శనగ ధరలను నిర్ణయించిందని, ఒక రైతుకు ఒక ఎకరానికి 20 కేజీల బస్తా చొప్పున ఇస్తారని,గరిష్టంగా ఒక రైతుకు రెండు క్వింటాళ్ల దాకా ఇస్తారని, త్వరలోనే పప్పు సెనగ విత్తన పంపిణీ రిజిస్ట్రేషన్ ప్రారంభిస్తామని తెలిపారు. రైతులు పశువులకు టీకాలు వేయించుకోవాలని సబ్సిడీతో డ్రిప్ పరికాలను ప్రభుత్వం అందిస్తుందని రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

దేశంలో ఎక్కడాలేని విధంగా పింఛన్‌ల పంపిణీ

విశాలాంధ్ర - అగళి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముందుచూపు దక్షతతో ఎన్‌టీఆర్ భరోసా కింద సామజిక భద్రతా పింఛన్ లను భారతదేశంలోని ఎక్కడా లేని విధంగా పెంచి అందిస్తున్నరని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పంపిణి చేయడం జరిగిందని మండల నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని కోడి పల్లి గ్రామంలో జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షుడు కే ఎన్ రమేష్, హనుమనపల్లిలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూతరాజు ఎంపిటిసి చంద్రప్ప, గాయత్రి కాలనీలో సీనియర్ నాయకులు రాజన్న, ఇరిగేపల్లిలో సర్పంచ్ లక్ష్మమ్మ లింగరాజు సోదరుడు మంజుచరణ్, మధూడిలో సర్వే హనుమంతరాయప్ప, కురుసొంగన పల్లిలో సీనియర్ నాయకులు శ్రీనివాసాచార్,ఇలా ప్రతి గ్రామంలో ఆగ్రామ నాయకులతోపాటు సచివాలయ సిబ్బంది వీఆర్వోలు అంగన్వాడీలు తదితర శాఖల అధికారులు మంగళవారం సామాజిక భద్రత పింఛన్‌లను పంపిణి చేశారు. మండల నాయకులు పింఛన్ పంపిణి చేస్తూ లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఉన్న ప్రభుత్వం పని చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను త్వరలోనే దశలవారీగా అమలు చేస్తారన్నారు. గ్రామంలో త్రాగునీటి సౌకర్యం, డ్రైనేజి, సి సి రోడ్డు వంటి అభివృద్ధి కార్యక్రమాలు సైతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పెన్షన్ పంపిణీ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

సబ్సిడీతో పప్పు సెనగ పంపిణీ చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర- శింగనమల: 60 శాతం సబ్సిడీతో పప్పు సెనగ పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటీ రామాంజనేయులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో రబీ సీజన్లో 60 శాతం సబ్సిడీ తో పప్పు శనగ విత్తనాలు ఇవ్వాలని మంగళవారం పుట్లూరు మండల కేంద్రములోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలో విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటీ రామాంజనేయులు, మండల కార్యదర్శి సత్తార్ గోపాల్‌లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వస్తే సామాన్య ప్రజల తో పాటు రైతులకు ఎన్నో విధాలుగా వూరట కలుగుతుందని ఆశపడి అధికారాన్ని కట్టబెట్టారన్నారు. రైతాంగాన్ని అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు టి.బాల గుర్రయ్య, ఉపాధ్యక్షులు చిన్ని కృష్ణుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న కుల్లాయప్ప, మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రారంభ మైన పొలం పిలుస్తోంది కార్యక్రమం

విశాలాంధ్ర- కూడేరు: మండలంలో ప్రారంభ మైన పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రారంభమైంది. వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా విస్తరణ సేవలను ప్రతి రైతు గడపకు చేరే విధంగా రైతు సాగు ఖర్చును గణనీయంగా తగ్గించి, మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ, ప్రకృతి వ్యవసాయాన్ని పాటిస్తూ, ఫలసాయాన్నీ పెంచడమే కాకుండా పండించిన పంటలను లాభసాటిగా అమ్ముకునే విధమైన ప్రధాన ఉద్దేశంతో రూపొందించబడిన పొలం పిలుస్తోంది ఉద్దేశ్యం. ఈ కార్యక్రమం సోమవారం కూడేరు మండలం లోని గొట్కూర్చ బ్రాహ్మనహల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి విజయ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, పట్టు శాఖ టీఏ శ్రీనివాసులు, విహెచ్‌ఏ పుల్లప్ప విఎహెచ్‌ఏ దామోదర్, అభ్యుదయ రైతులు జయరాం నాయుడు, మహమ్మద్, కాశీవిశ్వనాథ రెడ్డి, ప్రతాప్ నాయుడు, ఆంజనేయులు ఇతర గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రతిభను గుర్తించదానికే చెకుముకి పోటీలు

విశాలాంధ్ర-ఉరవకొండ: విద్యార్థుల ప్రతిభ గుర్తించేందుకే చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక ఉరవకొండ మండల అధ్యక్షులు తాటికొండ వెంకట్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎస్‌కె ప్రభుత్వ హైస్కూల్లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు చెక్‌ముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని 13 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు, దు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 8,9,10, తరగతి చదువుతున్న విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. వీరిలో ఎస్‌కె ప్రభుత్వ హైస్కూల్ కు చెందిన రిజ్వానా, సాత్విక్, హస్సిక, వివేకానంద ప్రైవేట్ పాఠశాలకు చెందిన శిజా, మలేహ, భూమిక అత్యంత ప్రతిభ కనపరచడంతో వీరికి మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరప్ప ప్రశంసా పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఆమిద్యాల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగ మంజుల, ఉరవకొండ ఎస్‌కె ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-శింగనమల: మండల వ్యాప్తంగా వర్షాలు కురవక పంటలు పూర్తిగా ఎండిపోయి రైతులు నష్టాలు ఊబిలో కోల్పోతున్నారని సిపిఎం పార్టీ రైతు సంఘం నాయకులు పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగామండల కార్యదర్శి భాస్కర్, రైతు సంఘం మండల కార్యదర్శి కొండారెడ్డిలు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వర్షాలు కురవక రైతు వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయి, రైతుల అప్పులు చేసే కుప్పలు పోసుకొని తీర్చలేని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. వేరుశనగ పంట ప్రస్తుతం ఊడలు దిగే పరిస్థితిలో ఉందని, ఊడలు గర్భం కరిగిపోతుందని, ప్రభుత్వం తక్షణమేరైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి జయరాముడు, బాలరాజు, శ్రీనివాసులు, ఆంజనేయులు, సుంకన్న, రామాంజనేయులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు

విశాలాంధ్ర- బుక్కపట్నం: మంగళవారం మండల కేంద్రం లోని బాలికల ఉన్నత పాఠశాల నందు సర్వశిక్ష సహకారంతో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీ పరీక్షలో మండల పరిధిలోని ఆరవ తరగతి ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొనగా మొదటి బహుమతి సిద్ధరాపురం జిల్లా పరిషత్, పాఠశాల విద్యార్థులు, రెండవ బహుమతి బుక్కపట్నం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. మొదటి బహుమతి పొందిన విద్యార్థులు ఈ నెల 27 న జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు, శాస్త్రీయ సాంకేతిక, నందు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వనజ, జనా విజ్ఞాన వేదిక సభ్యులు నాగరాజ వర్మ, రాజేంద్ర ప్రసాద్, గాయిత్రి, ఉపాధ్యాయులు బాబయ్య, చంద్ర శేఖర్, శిరీష, గాయత్రి పాల్గొన్నారు.

రెండు శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-పెనుకొండ: వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం పెనుకొండ, ఎర్రమంచి గ్రామాల నందు నిర్వహించడం జరిగింది. పెనుకొండ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు స్వయంప్రభ, పెనుకొండ నగర కన్వీనర్ శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. వ్యవసాయ అనుబంధ శాఖల పథకాల గురించి విస్తృతంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.అశోక్ కుమార్, రైతు సేవా కేంద్రం సిబ్బంది, ఆయా గ్రామాల రైతు సోదరులు పాల్గొన్నారు.